నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

సిఎం పర్యటనకు బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ హర్షవర్ధన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. గురువారం బృందావన్ గార్డెన్ లో పోలీస్ సిబ్బందితో సమీక్ష, సభా ప్రాంగణం, ర్యాలీ జరిగే రూట్ ఏర్పాటులు పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్,అదనపు ఎస్పీ రాములు, ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ బాలకోటి సిబ్బంది పాల్గొన్నారు.

నాగులవరం లక్ష్మీనరసింహారావుకు డాక్టరేట్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న నాగులవరం లక్ష్మీనరసింహారావుకు పిహెచ్.డి పట్టా లభించింది. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో" కర్పరాద్రిమహత్యం- ప్రబంధ పరిశీలన"అనేఅంశంపైన డాక్టర్ కె.చంద్రశేఖం రావు పర్యవేక్షణలో పిహెచ్.డి ని పూర్తిచేశారు. లక్ష్మీనరసింహరావుకు డాక్టరేట్ పట్టి లభించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ గురువారం హర్షం వ్యక్తం చేశారు.

వంశీ చంద్రారెడ్డికి కృతజ్ఞతలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల స్కీము లో ప్రభుత్వానికి డీడీ రూపంలో కట్టిన దుడ్లను కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్రారెడ్డి సహకారంతో తిరిగి ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని గొర్ల సహకార సంఘం చైర్మన్ శాంతయ్య తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాలనలో జిల్లాలో మొత్తం 16,300 మంది 43750 రూపాయల చొప్పున ప్రభుత్వానికి డీడీలు కట్టినట్లు వారు వెల్లడించారు. కేవలం 1377 మందికి మాత్రమే ఇచ్చారని మిగతా వారికి రాలేదని తెలిపారు. ఈ పైసలు వడ్డీలకు తెచ్చి చాలామంది గొల్ల కురువలు మొత్తం నికి జీడీలు చెల్లించడం జరిగిందని ప్రభుత్వం చొరవ తీసుకొని మా డబ్బులు మాకు ఇవ్వాలని స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి మొత్తం డబ్బులను వాపసు ఇచ్చారని తెలిపారు. బుధవారం రోజు 8400 మందికి వారి వారి అకౌంట్లో డబ్బులు తిరిగి పడ్డాయని వారు గుర్తు చేశారు. మా సమస్యను పరిష్కరించి మాకు ఆర్థికంగా తోడ్పాటు అందించిన ఎమ్మెల్యేకు ఎంపీ అభ్యర్థి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చందు యాదవ్ యాదయ్య యాదవ్ శ్రీనివాసులు కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

70 ఏళ్ల నష్టాన్ని పూర్తి చేయడమే రేవంతు లక్ష్యం

- వంశీ నామినేషన్ కార్యక్రమానికి సీఎం రాక
- స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాకు చెందిన వ్యక్తి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో 70 ఏళ్లు జరిగినష్టాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా సీఎం పని చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల వల ఈ ఉమ్మడి జిల్లా ఎప్పుడు అభివృద్ధి జరగలేదని మన జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఈ జిల్లాకు ఒక వరం లాంటిది అన్నారు. వచ్చిన అవకాశాన్ని జిల్లాలోని ప్రతి ఒక్కరి సహకారంతో కెసిఆర్ 10 ఏళ్లలో మెదక్ జిల్లా చేసిన అభివృద్ధి కన్నా 100 రేట్లు ఈ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అలాంటి సందేశం ఇవ్వడానికి శుక్రవారం మరోసారి ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఎమోషనల్ తో ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో వంచల్లా వంశీ చంద్రారెడ్డిని గెలిపించాలని అభివృద్ధికి మొదటి మెట్టుగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో మహబూబ్నగర్ జిల్లాను అభివృద్ధిలోనే మొదటి స్థానంలో ఈ ముఖ్యమంత్రి నిలబెడతాడని వారు తెలిపారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు పనులను అతివేగంగా పూర్తి చేస్తామని వారు అన్నారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రముఖులు భారీ సంఖ్యలో ముఖ్యమంత్రి కి స్వాగతం పలికింది రావాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ పాల్గొన్నారు.

అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన మోదీ

- టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోదీ అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న మోదీ గిరిజనులు, ఆదివాసీలకు ఉపయోగపడే ఒక చట్టం కూడా చేయలేదని ఆరోపించారు. నరేంద్రమోదీ గిరిజన వ్యతిరేకి అని నిరూపితమైందన్నారు. పదేళ్ల పాలనలో తాను చేపట్టిన పథకాల చెప్పి ఓట్లు అడిగితే అభ్యంతరం లేదు కాని, కాని రామాలయం పేరు మీద ఓట్లు వేయమని అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశ ప్రధానమంత్రుల్లో ఫెయిలూర్ ప్రధానిగా మోదీ నిలిచారని ఎద్దేవాచేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు అంటూ బీజేపీ ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నదని, 150కి మించి గెలవలేని పరిస్థితి ఉండన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో 10 సీట్లు రావని, నార్త్ రాష్ట్రాల్లో బీజేపీ నిలబడలేని స్థితిలో ఉందన్నారు. దేశంలోని ప్రజలందరూ మోదీని ఓడగట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 300కుపైగా సీట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనుందని తెలిపారు. నేడు (శుక్రవారం) మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని గిరిజనులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 80శాతం గిరిజనులు ఓట్లు వేశారని, ఎంపీ ఎన్నికల్లో 90శాతం ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ లింగంనాయక్, రాష్ట్ర కన్వీనర్లు గోపాల్ నాయక్, గంగ్యానాయక్, జిల్లా కోఆర్డినేటర్ రాంచందర్ నాయక్, పట్టణ అధ్యక్షులు రవినాయక్, మండల అధ్యక్షులు తులసిరాం నాయక్, నాయకులు శంకర్ నాయక్, శ్రీనునాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ నామినేషన్లు ప్రారంభం

- బీజేపీ,కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు..
- ఒకే రోజు మూడు నామినేషన్లు దాఖలు
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంకు రెండు
- మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు గురువారం ఏప్రిల్ 18 నోటిఫికేషన్ వెలువడింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలైన నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ఎంపీ స్థా నాలకు నోటిఫికేషన్ వెలువడింది. లోక్‌సభ ఎన్నికల్లో కీలకమైన గెజిట్ నోటిఫికేషన్ గురువారం ఉదయం విడుదల

మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మహబూబ్‌నగర్ కలెక్టర్ రవి కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వుడ్ పార్లమెంట్‌కు బిజెపి పార్టీ అభ్యర్థి గా పోతుగంటి భరత్ ప్రసాద్ గురువారం మొదటి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ కు పోతుగంటి భరత్ ప్రసాద్ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. నాగర్ కర్నూల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి సహకార ఎమ్మెల్యేలతో కలిసి నామినేషన్ పత్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు ఎం,పీ. పోతుగంటి రాములు(బి. ఆర్.ఎస్), కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ,నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు,బీజేపీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్క రఘునందన్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

కాగా .. అదే రోజు నుంచే నామినేషన్ల పర్వం కూడా ప్రారంభం అయ్యింది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఈ నెల 25గా నిర్ణయించారు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన, 29 ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13న పోలింగ్ జరగనుండగా, జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఏ సంస్థ, ఏ వ్యక్తి.. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సర్వేలు వెల్లడించకూడదు. ప్రీ -పోల్ సర్వే కానీ, ఒపీని యన్ పోల్ సర్వే కానీ, అంశాల వారీ సర్వే కానీ.. ఎలాంటి సర్వే వెల్లడించ కూడదు. జూన్ 1న మాత్రం ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించడానికి ఎన్నికల సంఘం అనుమతించిందని కలెక్టర్లు చెప్పున్నారు.



ఎవరి ధీమా వారిదే

జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలకు జరుగుతున్న ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం గురువారం ప్రారంభమైంది. అభ్యర్థులు అత్తహంగా తమ నాయకులతో కలిసి ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ప్రధాన నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో తమ పార్టీవే విజయం అంటూ ఎవరి దీమా వారే వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మల్లు రవి నామినేషన్ దాఖలు చేసే సమయంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాయకులు ఉన్నారు. అభ్యర్థి పోతుగంటి భారత్ ప్రసాద్ నామినేషన్ వేసే సమయంలో జక్క రఘునందన్ రెడ్డి దిలీప్ కుమార్ లు పాల్గొన్నారు. వారి కానువైతే వచ్చినప్పటికీ కలెక్టర్ కార్యాలయానికి నిబంధనల మేరకు ఐదు మందిని మాత్రమే అనుమతించాలి. మిగతా సభ్యులు శుక్రవారం అత్వా సంఘ తమ నామినేషన్లు దాఖలు చే సే అవకాశాలున్నాయి.

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కింగ్ షోటోకాన్ 26వ వేసవి శిక్షణ శిబిరాల బ్రోచర్లను ఆవిష్కరణ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

వేసవి కరాటే శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఆధ్వర్యంలో వచ్చేనెల 2 నుంచి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాల బ్రోచర్లను గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల నుంచి కింగ్ షోటోకాన్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని విద్యార్థులు, యువకులు కరాటే శిబిరంలో పాల్గొని శిక్షణ పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెల్ఫ్ డిఫెన్స్, ఫిట్ నెస్ పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కింగ్ షోటో కాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ ఈ ఏడాది 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలను జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణ, షాసాబ్ గుట్టలోని అల్ నూర్ స్కూల్లో వచ్చేనెల 2 తేదీ నుంచి జూన్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శిబిరాలు ఉంటుందని, శిబిరంలో కరాటే, కిక్ బాక్సింగ్, జూడో, బాక్సింగ్, యోగా, సెల్ఫ్ డిఫెన్స్, ఫిజికల్ ఫిట్ నెస్ పై శిక్షణ అంజేస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. మిగతా వివరాల కోసం 9849301171 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధి చెన్న వీరయ్య, నాయకులు సీజే బెనహర్, సాదుల్లా జునేది, శాంతన్న యాదవ్, ప్రవీణ్ కుమార్, సీనియర్ కరాటే విద్యార్థి ఆర్ష్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులపై ఏబీవీపీ గుండాల దాడిని ఖండించండి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై దాడి చేసిన ఏబీవీపీ గుండాలను కఠినంగా శిక్షించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. గురువారం భగత్ సింగ్ చౌరస్తాలో ఏబీవీపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధరాత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై ఏబీవీపీ గుండాలు దాడికి పాల్పడ్డారు. సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారు. గత రెండు రోజుల క్రితం పిడబ్యూడి విద్యార్థిపై దాడి చేసిన ఏబీవీపీ చేయలేదని అబద్ధాలు ప్రచారం చేసిందన్నారు. ఏబీవీపీ అబద్ధాలను ఎస్ఎఫ్ఐ సాక్ష్యాలతో సహా నిరూ పించిందన్నారు. సిద్ధాంతపరంగా ఎదుర్కొనే చేతకాక నాయకులపై దాడికి దిగుతున్నారని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జ్ మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా భౌతిక దాడికి పాల్పడ్డారు. అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసి గాయపర్చారు. గాయాలపాలైన విద్యార్థులను అంబులెన్స్ ద్వారా హెల్త్ సెంటర్ కు తరలిస్తుంటే అంబులెన్స్ హస్పిటల్ వెళ్ళకుండా అడ్డుకోని అంబులెన్స్‌లోని వారిపై దాడికి పాల్పడలని ప్రయత్నం చేశారు. సెక్యూరిటీ, ఇతర విద్యార్థులను సైతం భయ బ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేశారు. వారికి వారే గాయాలు చేసుకోని ఎస్ఎఫ్ఐ తమపై దాడి చేసిందని అబద్ధాలు చేప్తుందన్నారు. వరుసగా క్యాంపస్‌లో విద్యార్థుల నుండి తిరస్కరణ గురైతున్న ఎబివిపి ఎస్ఎఫ్ఐ పై దాడులు చేసి బెదిరింపులు గురిచేయాలనుకుంటుంది. ఏబీవీపీ దేశంలో యూనివర్శిటీలలో మీరు ఎన్ని దాడులు చేసిన, నికరంగా విద్యార్థుల సమస్యలపై పోరాటం ఆగదన్నారు. ఈ దాడిని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు,ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు నందు, ఈశ్వర్ నాయకులు శివ,రాజు, రాము, రమేష్, పాల్గొన్నారు.

ఏబీవీపి గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఏబీవీపి గుండాలు ఎస్ఎఫ్ఐ నాయకులపై చేసిన దాడికి వ్యతిరేకంగా పాలమూరు యూనివర్సిటీలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. యూనివర్సిటీలలో విద్యార్థి ఎన్నికల్లో అన్ని యూనివర్సిటీలలో ఎస్ఎఫ్ఐ విజయం సాధిస్తుందన్నారు. దీనిని జీర్ణించుకోలేక ఏబీవీపి గుండాలు ఎస్ఎఫ్ఐ నాయకులు పై దాడికి పాల్పడుతున్నారని యూనివర్సిటీ అధ్యక్షుడు మహేష్ అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం కొట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేయడం సరైనది కాదని అన్నారు. భవిష్యత్తులో ఏపీవీపీ కి తగినంత బుద్ధి చెబుతామని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మరియు విద్యార్థులపై దాడి చేసిన ఏబీవీపీ గుండెలను కఠినంగా శిక్షించాలని, లేకపోతే యూనివర్సిటీ కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అంజి .దేవరాజ్ .ఆనంద్ వేణు. నరేష్. గోపాల్ బాలరాజు. తదితరులు పాల్గొన్నారు.

అడుగంటిన ఆశలు

- ఎండుతున్న పంటలు
- అడుగంటిన భూగర్భ జలాలు
- నూతన బోర్లు, బావులు తోడకంతో అదనపు ఖర్చు



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల లోని ఇప్పటికే చెరువులు నీళ్ల లేక అడుగంటుకపోయాయి. మండలంలో మొత్తం 5600 ఎకరాలో పంట సాగు చేయగా300 ఎకరాలు ఎండిపోయినట్లు రైతులు తెలిపారు. అధికారుల సూచన మేరకు గత ఏడాది కంటే ఈసారి వరి తక్కువగానే సాగు చేశారని, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని గాదిర్యాల్, నంచర్ల,మంగంపేట్,చౌదర్పల్లి, మొకర్లబాద్,అన్న రెడ్డి పల్లి, జూలపల్లి, భూమ్మికుంట తండా తదితర గ్రామాలలో కూడా రైతులు బోర్ల కింద వేసిన వరి పంట ఎండిపోవడంతో ఏం చేయాలో దిక్కు తోచనే స్థితిలో ఉన్నారు. కొందరి పంటలు పాలు పోసుకునే సమయంలోనే ఎండి పోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిన వరి పంటను చూడడానికి ఏ అధికారి ఇంతవరకు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

భూగర్భ జలాలు అడుగంటాయి. బోర్లు, బావులు ఎండిపోయాయి. అరుగాలు కష్టపడి పండించిన పంట చేతికొచ్చే దశలో నీళ్లు లేక ఎండిపోతున్నాయి.దీంతో రైతులు చేసేది ఏమీ లేక పశువుల మేపుతున్నారు...లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కళ్ళముందే ఎండిపోతుంటే రైతులుకన్నీటి కోసం చెప్పలేనిది.గతేడాది వానకాలం సరైన వర్షాలు కురువకపోవడంతో ప్రధానమైన జలాశయాలు పెద్ద చెరువులు, కుంటలు ఎండిపోయాయి. కుంటల మీద చెరువుల మీద ఆశ పెట్టుకుని రైతులు వరి పంటలు సాగు చేశారు. లక్షలు పెట్టుబడి పెట్టి ఎండిపోతుంటే రైతుల పరిస్థితి దారుణంగా మారింది.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ రాజాపూర్


రాజాపూర్ మండల కేంద్రంలో చారుకొండ రాములమ్మ(65) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం రాములమ్మ అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో వనపర్తి దేవేందర్, బాలయ్య, లింగం, గోపాల్, నర్సింహులు, శేఖర్, నర్సింహులు గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం..

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామ పంచాయతికి చెందిన నేల్లి రామస్వామి కూతురు శిరీష వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, శశిధర్, వార్డు మెంబెర్స్ లింగమయ్య, పండ్ల చెన్నయ్య, యువసేన నాయకులు రాములు, మహేష్,సత్యనారాయణ, నాగరాజు, మల్లేష్, రామస్వామి, కృష్ణయ్య రామస్వామి, నర్సింలు, కృష్ణయ్య, రామస్వామి గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానం చేసిన 'పురం శ్రీనివాసులు '

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ కు చెందిన పురం శ్రీనివాసులు (85) తన మరణాంతరం నేత్ర దానం చేసి ఆదర్శంగా నిలిచారని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో కన్నుమూశారు. శ్రీనివాసులు తన నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపును ప్రసాదించి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. అనారోగ్య కారణాల చేత కన్నుమూసిన శ్రీనివాసులు కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులు సూర్య కళ , శివకుమార్, రవి కుమార్, రాజేంద్ర కుమార్ , ప్రవీణ్ కుమార్ లు ఈ విషయంగా తమన్ సంప్రదించినట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు నట రాజు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి కి చెందిన టెక్నీషియన్ శివ కు సమాచారం అందించారు. సత్వరమే స్పందించిన శివ పురం శ్రీనివాసులు ఇంటి కి రాత్రి 11.30 గంటలకు చేరుకొని ఆతని నుంచి కార్నియా ను సేకరించారు. అనంతరం శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు కార్నియా సేకరించినట్లు టెక్నీషియన్ శివ ధృవ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లయన్ నటరాజు మాట్లాడుతూ నేత్ర దానం చేసిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులను అభినందించారు. ఇప్పటి వరకు మహబూబ్ నగర్ పట్టణం లో 159 మంది నుంచి కార్నియా ను సేకరించినట్లు తెలిపారు. మరణానంతరం నేత్ర దానం చేస్తే ఇద్దరికి చూపును ఇచ్చిన వారమవుతామని అన్నారు. నేత్ర దానం చేసేందుకు 9666900900కు సంప్రదించాలని కోరారు.

లక్షల్లో పెట్టుబడి పెట్టాను



7ఎకరాల్లో వరి సాగు చేశాను. సుమారు రూ. 1,60,000 పెట్టుబడి పెట్టిన వరి చేను ఎండిపోవడంతో నాలుగు బోర్లు వేశాను.నీళ్ల పడకపోవడంతో 6 ఎకరాలు ఎండిపోయింది.వరి చేనుకు,బోర్ల కు మొత్తం పెట్టుబడి 3.50 వేలు అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. పెట్టుబడి కోసం చేసిన అప్పు ఎలా తీర్చాలో దిక్కు దోచని స్థితిలో ఉన్నాము ఎండిన వరి పంటలో పశువులు మేతకు వదిలాము.

చిన్నయ్య, రైతు ద్యానమోని గ్రామం

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్



వనపర్తి : అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఎం. నగేష్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్ర మం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసు కున్నారు. అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండా వెనువెంటనే మిల్లులకు తరలించాలని మిగిలిన వాటిపై టార్పాలిన్‌లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి డ బ్బులు సకాలంలో జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. వెల్టూర్, చిల్కటొని పల్లి, ముందరి తాండా , గోపాల్ పేట మండలంలోని బుద్దారం, పోలికేపహాడ్, తాడిపర్తి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ రోజున అవసరమైన మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు



ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో సందర్భంగా గురువారం పట్టణంలోని గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకుల దగ్గర అగ్ని ప్రమాద నివారణ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు .ఈ కార్యక్ర మంలో కేంద్రం అధికారి శ్రీనివాస రావు, సిబ్బంది సంజీవరెడ్డి, రాములు భానుచందర్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానం

పెబ్బేరు : మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఉమ్మడి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా పెబ్బెర్ మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయి వాలీబల్ టోర్నమెంట్‌కు మొదటి బహుమతిని కైవసం చేసుకున్న మరికల్ జట్టు కు రూ.30000 లు దాత వనపర్తి ఎమ్మెల్యే తూడీ మెఘారెడ్డి అందించారు. వారి అదేశానుసరం వారి యొక్క అనుచరవర్గం మొదటి బహుమతి నగదు తో పాటుగా షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు టీ. వీరస్వామి నాయుడు, బీసీ సెల్ మండల ప్రధాన కార్య దర్శి కుమ్మరి రాముడు, గ్రామ అధ్యక్షులు ఎల్లస్వామి నాయుడు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండారెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ చాకలి రాముడు. ఉపా ధ్యక్షులు కాశన్న. సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీను, బక్కన్న, బాలస్వామి, చిన్న వెంకటయ్య, శివయ, మన్యం,గాలేన్న,బాలరాజు నవీన్ గౌడ్ ఎదుల రాజు,నడిపి వెంకటయ్య, ఇదన్న,గోపాల్ అంజి మేకల రాముడు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

వనాలను సంరక్షించాలి

- ఏపీడీ సయ్యద్ సుల్తాన్



మదనాపురం : వనాలను సంరక్షించాలని ఏపీడీ సయ్యద్ సుల్తాన్ అన్నారు. మదనపురం మండలంలోని రామన్ పాడ్ ప్రాజెక్ట్ దగ్గరలోని సంపద వనాలను గురువారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. మొక్కల పెరుగుదలపై అసంతృప్తిగా ఉన్న ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోజు నీటిని సమృద్ధిగా పట్టించి మొక్కలను పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సంపద వనాలను సమృద్ధిగా ఉంచితేనే బిల్లులు సక్రమంగా వస్తాయని సూచించారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ కురుమూర్తి మాట్లాడారు. సంపద వనాలకు ఏర్పాటు చేసిన సామగ్రి బిల్లులు ఇప్పటి వరకు రాలేదని అధికారుల ముందు వాపోయారు. సర్పంచులుగా ఉన్నంత వరకే సంపద వనాలు బాగున్నాయని ప్రస్తుత పరిస్థితిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు మొక్కల పెంపకం సరిగ్గా లేదని మరికొందరు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ నాగేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నుస్రత్, గ్రామస్థులు ఉన్నారు.

గిరక పోటీల విజేతలకు ..
బహుమతుల ప్రదానం



ఆత్మకూరు : మండలంలోని మూలమల్ల గ్రామంలో" శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా" ఎద్దుల గిర్క పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కల్లుగీత కార్మిక సెల్,కేశం నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.మొదటి బహుమతి "మదనపురం కాసిం" గెలుపొందారు, వారికి గౌరవ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వాకిట శ్రీహరి రూ. 20,000/రూపాయలను సమకూర్చారు.రెండవ బహుమతి "కుర్వ నిర్ల రిషి" గెలుపొందారు వారికి రెండో బహుమతి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ రూ.15,000/- అందజేశారు. మూడో బహుమతి "దారేపా" ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయచూరు పరమేష్ 10,000/- అందజేశారు. నాల్గవ బహుమతి "చిట్యాల నవీన్" ఆత్మకూరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పార్టీ అధ్యక్షులు రహమతుల్లా " 8,000/- అందజేశారు. ఈ కార్యక్రమంలోఅమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షులు' మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శేఖర్ రెడ్డి , పులివెందర్ రెడ్డి , ప్రతాప్ రెడ్డి, ఆనంద్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల వివిధ నాయకులు ఆత్మకూరు ఆరో వార్డు కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయకులు నాగేశ్వర్, కాంగ్రెస్ ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు"సంగేపాగా వంశీ మరియు మూలమల్ల మాజీ ఎంపీటీసీ "లక్ష్మన్న ములమల్ల గ్రామ మాజీ అధ్యక్షులు" సహదేవ్ నరేష్ గోపాల్ సుధాకర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు " ఆనంద్ , ములమల గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెబ్బేరు : మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఈటపాగ కరుణాకర్ భార్య పుల్లమ్మ అనారోగ్యం కారణంగా బుధవారం రాత్రి మృతి చెందారు. దీంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజశేఖర్ మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా రూ.10వేల రూపాయలు పంపగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు, గోల్డ్ బాలస్వామి, కురుమూర్తి,పెంచికలపాడు మాజీ సర్పంచ్ గోవిందు నాయుడు ఆర్థిక సాయం అందజేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గత మూడు నెలల క్రితం ఏ కుటుంబానికి చెందిన మృతురాలి కుమారుడు చనిపోగా వారి కుటుంబానికి ఆసరా నిలబడి రావుల చంద్రశేఖర్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు.



సీఎస్‌సీలలో మోసాలు....!



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వివిధ సీఎస్సీ కన్స్యూమర్ సర్వీస్ సెంటర్‌లలో నిరక్షరాస్యులు, అమాయక ఖాతా దారులు మోసాలకు గురి అవుతున్నారు. స్థానికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వారి కస్టమర్ సర్వీస్ సెంటర్ లు ఏర్పాటు చేసుకున్నారు. బ్యాంకు వారు బ్యాంకులలో రద్దీ తగ్గించి ఖాతాదారులకు త్వరితగతంగా బ్యాంకు సేవలు అందించడం ,పరోక్షంగా ఉపాధి నిమిత్తం సీఎస్సీ సెంటర్ల నిర్వహణకు అనుమతులను ఇచ్చింది. అయితే దీనినే సీఎస్సీ సెంటర్ నిర్వాహకులు ఆసరాగా చేసుకుని కొందరు కేంద్రాలకు వచ్చే అమాయక ,నిరక్షరాస్య ప్రజలతో డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం, ఖాతాలోని డబ్బులు ఇవ్వక పోవడం, వంటి మోసాలకు గురి చేస్తున్నారు. అదేవిధంగా సేవా రుసుములు ఎలాంటి తీసుకోకున్నా సర్వీస్ సేవలందించాలి గాని ప్రతి సేవకు రుసుములు తీసు కుంటున్నారు . కొందరు కస్టమర్లకు నిర్వాహకులు ఖాతాలో డబ్బులు వేసుకొని కస్టమర్ ఖాతాలో వేయకపోవడం, జమ కావడంలేదని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకులో రూ.20వేల పైన ఉంటేనే డబ్బులు వేయడం, తీయడం అవకాశం కల్పించారు. దీంతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పని పరిస్థితిలో కస్టమర్లు సర్వీస్ సెంటర్ పాయింట్ దగ్గరికి వెళుతున్నారు. ఒక గ్రామ పంచాయతీ కార్మిక కార్మికుడి ఖాతా డబ్బులు పరిశీలించమని కోరగా అతని ఖాతా నుంచి నిర్వాహకుల ఖాతాలోకి డబ్బు బదిలీ చేసుకున్నట్లు సమా చారం. అదేవిధంగా బాలకృష్టాపురం గ్రామానికి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలు ఖాతాలో జమ చేయడానికి డబ్బులు వేయగా అట్టి ఖాతాలో జమ కాలేదని తేలింది. ఇట్టి విశయాలపై బ్యాంకు అధికారులను సంప్రదించగా సిఎస్సి సెంటర్ నిర్వాహకులతో సమావేశపరిచి ఖాతాదారులకు సక్రమంగా సేవలు అందించాలని సూచిస్తామని తెలిపారు. సి సెంటర్లో మొత్తం మీద సామాన్య నిరక్షరాస్య ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు.

డబ్బులు వేయమని ఇస్తే వెయ్యలేదు..

మా గ్రామ మహిళా సంఘ సభ్యులకు ఖాతాలో జమ చేయడానికి డబ్బులు వేయమని ఇవ్వగా అట్టి ఖాతాలో డబ్బులు జమ కాలేదు. ఇట్టి విషయంపై బ్యాంక్ మేనేజర్ కు ఫిర్యాదు చేయడమైనది.

బీ. లాలమ్మ , బాలకిస్టాపురం.

డబ్బులు ఇవ్వకుండా ఇచ్చిన అని అంటున్నారు..



నేను ఖాతాలోని డబ్బులు ఎంత ఉన్నాయో పరిశీలించాలి కోరగా నా ఖాతాలోని డబ్బులు బదిలీ చేసుకొని నాకు డబ్బులు ఇవ్వలేదు కానీ, ఇచ్చిన అని చెబుతున్నారు.

బీ. కురుమన్న , సింగంపేట.

డబ్బులు ఎక్కువ తీసుకునుటకు అనుమతి ఇవ్వాలి



స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో.. కస్టమర్లకు ఖాతా దారులకు రూ.20వేల వరకు బయట తీసుకోవడం అనడం సమంజసంకాదు, తక్కువ డ బ్బులు కూడా ప్రజలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

బీ. రాజు, సీపీఐ(ఎం) నాయకులు,

సమావేశపరిచి సూచనలు చేస్తాం

సీఎస్‌సీ కన్స్యూమర్ సర్వీస్ సెంటర్స్ నిర్వాహకులకు సమావేశపరిచి ఖాతాదారులకు సక్రమమైన సేవలు అందించాలని సూచించి, తగు చర్యలు తీసుకుంటాం

బీ.అబ్బాస్ అలీ, మేనేజర్ ఆత్మకూర్.

ఎన్నికల ఖర్చుల, జమకు పకడ్బందీ చర్యలు

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరబ్





నవతెలంగాణ వనపర్తి :

పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి తరపున ప్రచారానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి ఎన్నికల వ్యయం కింద జమ చేసేవిధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరభ్ జిల్లా అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్, 2013 బ్యాచ్ ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ , ఛత్తీస్ ఘడ్ అధికారి గురువారం ఉదయం వనపర్తి జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పెబ్బేరు వద్ద ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. అనంతరం వనపర్తి శివారులోని మెట్టుపల్లి వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటికల్ సర్వలియన్స్ బృందం ను కలిసి వారి పనితీరును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి జరిగే లావాదేవీలు అధికమొత్తంలో డబ్బు లావాదేవీల పై ఎలాంటి నిఘా పెట్టారు, లిక్కర్ కంట్రోల్ విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ తో కలిసి సమీకృత కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరీ కమిటీ సెంటర్ ను పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలకులు ప్రచారానికి పార్టీ ద్వారా, అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసా ను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తె వెంటనే తన ఫోన్ నెంబర్ 8019832010 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఎన్నికల్లో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కించి మదింపు చేయడం జరుగుతుంది ఖర్చులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ౕ, ఎస్.ఎస్.టి. , వీ.ఎస్ టి బృందాల పనితీరు, ఎక్సైజ్ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, బ్యాంకు లావాదేవీల పై నిఘా, మీడియా ద్వారా చేసే ప్రచార ఖర్చుల లెక్కింపు తదితర అంశాలను వ్యయ పరిశీలకులను విశదీకరించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదుల, సి.విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు వచ్చిన 7 ఫిర్యాదుల పరిష్కారం, వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సాంకేతికతను దగ్గరుండి వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలపైనే కానీ..అభివృద్ధిపై ఏది..?

- నీటి ఎద్దడీని తీర్చుకుంటే ఆందోళనలే
- జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



మదనాపురం : రాజకీయాలపైన ఉన్న మమకారం అభివృద్ధిపై చూయించాలని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనపురం మండలంలోని రామన్పాడ్ ప్రాజెక్టును నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఏ ప్రభుత్వంలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు ప్రాజెక్టు పూర్తిగా నీటి మట్టంతో తగ్గిపోయి ఖాళీగా దర్శనం ఇస్తుందని ఇలాంటి రోజులు వస్తాయని ప్రజలు కూడా అనుకోలేదన్నారు. పంటలు పండించే రైతులు అవస్థలు పడితే, ఇంకోవైపు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు తాగునీటి ఎద్దడి వచ్చే పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు.ప్రాజెక్టుకు దగ్గరలో ఉన్న పంపు హౌజ్ దగ్గర వరకు కూడా నీళ్ళు లేకుంటే పాలకుల తీరు ఏ విధంగా అర్థం చేసుకోవచ్చని విమర్శలు గుప్పించారు.మంత్రి నీళ్లను తీసుకెళ్లినా,ప్రజలు అవస్థలు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యేకు మాత్రం రాజకీయాలే ప్రదానం అన్నట్లుగా పూటకు తగ్గట్టుగా వ్యవహరించట్లు ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రైతులకు, ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి నీటి గోస లేకుండా అండగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు అవగాహన చేసుకొని ప్రజల అవసరాలకు నీటి కొరత లేకుండా చూస్తే బాగుంటుందని, రాజకీయాలపైన ఉన్న మమకారం అభి వృద్ది తీరుపై చూయించాలన్నారు. లేకపోతే ప్రజలకు న్యాయం జరిగేవరకు ఆందోళనలు చేపట్టడం ఖాయమని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పంచులు విజయేందర్ రెడ్డి, కురుమూర్తి,కోట్ల తిరు పతయ్య, శివశంకర్, అరుణారమేష్,మాజీ డైరెక్టర్ దేశీ వెంకటేష్, మదనాపురం బిఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, నాయ కులు మాసన్న యాదవ్, రాములు, శ్రీనివాసులు, గోపాల్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్ఐ నాయకులపై ..
ఏబీవీపీ గుండాల దాడీకి ఖండన

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము

వనపర్తి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నేతలపై ఏబీవీపీ దారుణ హింసాత్మక ఘటనకు తెరలేపిందని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండి హతిక్ అహమద్, యూనియన్ సెక్రటరీ కృప, జార్జ్ తదితరులపై దాడీ చేయడం దారుణమన్నారు. మహిళా సహచరులను ఏబీవీపీ గూండాలు దుర్భసలాడారన్నారు. వారిని పట్టుకొని భౌతికంగా దాడి చేశారన్నారు. మూడు రోజుల ముందు వారు ఎస్ఎఫ్ఐ క్రియాశీల సభ్యులు హర్షపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతటితో ఆగకుండా ఇప్పుడు ఈ క్రూరమైన హింసకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఏబీవీపీ మతోన్మాద గుండాల్లారా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నిర్వహిస్తున్నటువంటి పోరాటాలలో శాస్త్రీయమైనటువంటి విద్యా విధానం కోసం అందరికీ విద్యా అవకాశం కావాలని పనిచేస్తున్నటువంటి ఎస్ఎఫ్ఐ నేతల మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదంతో పని చేస్తోందన్నారు. స్వాతంత్రం ప్రజా స్వామ్యం సోషలిజం ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ విజయం సాధి స్తుందని, ఓడిపోయిన ఏబీవీపీ మతోన్మాద గుండాలు జీర్ణించు కోలేక దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పద్ధతి మార్చుకోకపోతే ప్రతి దాడులకు పూనుకుంటామని హెచ్చ రించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయ కులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

ఉపాధి హామీ కూలీల పని దినాలు పెంచాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు

పెబ్బేరు : ఉపాదిలో కూలీ, పని దినాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామం, కంచిరావుపల్లితండా లలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు తమ సమస్యలను తెలియ పరుస్తూ , ఉపాదిలో చేసిన కష్టానికి డబ్బులు సరిగా రావటం లేదని, అభద్రతా భావంతో పనులు చేస్తున్నామని, ఆర్థిక పరిస్థితులు బాగలేక పనికోస్తే తక్కువ కూలి, ఎక్కువ రోజుల తర్వాత డబ్బులు రావటం జరుగుతుందని, పని దినాలు చాలక ఇంటివద్ద కాలం వెల్లబుచ్చాలని, పనికి వస్తే, కష్టాలు, బాధలే తప్ప బతకటం కష్టంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ మోడీ పాలనలో. పెరుగుతున్న ధరలకనుగుంగా కూలీ రేట్లు పెంచటం లేదని, వ్యవసాయంలో యంత్రాలు రావటం, కలుపు నివారణ మందులు రావటం వలన, వర్షాభావ పరిస్థితులు సానుకూలంగా లేక పోవటం వలన వ్యవసా యంలో పని దినాల సంఖ్య తగ్గుతుందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు ప్రతి కూలీ మనిషికి వంద రోజుల పని దినాలు కల్పించాలని, లేదా ప్రతి జాబుకార్డుకు రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్లమెంటు ఎన్నికల్లో వ్యవసాయ కూలీలతో ఏకమై గద్దెదించే రోజులు దగ్గరవు తున్నాయనిహెచ్చరించారు.

బాధితులను పరామర్శించినఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గొరిట గ్రామానికి చెందిన ఎండి అజీజ్ భూ తగాదాలలో ప్రత్యర్థులు హత్యాయత్నం చేయగ గాయాలతో తప్పించుకున్న బాధితుడు మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి గురువారం సాయంత్రం బాధితుడుని పరామర్శించి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్ హర్షవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డి గిరిజ శంకర్ భాస్కర్ గౌడ్ అంజలయ్య తదితరులు వున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వికలాంగుడు గడ్డం నరసింహ అనారోగ్య కారణాల వలన మరణించాడు. విషయం తెలిసిన కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పరిటాల శ్రీనివాస్ రెడ్డి 5000 ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా తెలుపగా మాజీ ఉపసర్పంచ్ పిల్లి రాములు బొల్లెద్దుల శ్రీనివాసులు మృతుని కుటుంబానికి గురువారం అందజేశారు. చేసిన ఆర్థిక సహాయం అందజే సారు. సహృదయంతో హృదయంతో ఆర్థిక సహాయం అందజేసిన పగడాల శ్రీనివాస్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పిల్లి రాములు, సాలె నారాయణ, బుల్లెద్దుల శ్రీనివాసులు సిపిఐ, గడ్డం బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- బిజినేపల్లి

బేకరీలు, హోటల్లోనూ కల్తీ ఆహార పదార్థాలను విక్రయించిన, నాణ్యత ప్రమాణాలు లేని నిత్య అవసర వస్తువులను ప్రజలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా దుకాణాల లైసెన్సును రద్దు చేయనున్నట్లు జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి మనోజ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బెంగళూర్ అయ్యంగారి బేకరి, హోటల్స్ గురువారం ఆకస్మిక తనిఖీ చేసి ఆహార పదార్థాలను పరిశీలించి కాంపిల్స్‌సేకరించారు. సేకరించిన శాంపిలోను, ల్యాబ్లో పరిశీలనకు పంపించనున్నట్లు తెలిపారు.శాంపిల్స్లో కల్తీ జరిగినట్లుగా గుర్తిస్తే సం బంధిత యజమానిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాల లైసెన్సు రద్దు చేయించనున్నట్లు పేర్కొన్నారు.హోటల్స్, బేకరీల్లో విధిగా పరిశుభ్రతను పాటించడంతో ఆహార వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట సిబ్బంది వాజీద్ ఉన్నారు.

రేపు దళిత పొలిటికల్ జేఏసీ పార్లమెంటు స్థాయి సమావేశం..

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయ సమావేశపు హాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయి దళిత పొలిటికల్ జేఏసీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించబోతున్నట్లు దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరు జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి వివిధ సంఘాలు హాజరుకావాలన్నారు.ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో నిర్ణయం తీసుకునే విధంగా కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం ఈఓ శ్రీనివాసరావు,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అధ్యక్షుడు రాజల్ రావు అధ్యక్షతన హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఒక సంవత్సరానికి గాను మొత్తము 1లక్ష 4 వేల 468 రూపాయలు వచ్చినట్లు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రామస్వామి గౌడ్, దుడ్డు ఎర్రయ్య, ఆలయ అర్చకుడు, జూనియర్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం ప్రజలను రక్షించుకుందాం

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో 138వ మే డే దినోత్సవం సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు.ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు తప్పేట కిరణ్ కుమార్ మారేడు శివశంకర్ పాల్గొని విడుదల చేశారు.అమెరికా నగరం "హే" మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య, సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో జరిగిన నిరసన ప్రదర్శనలు సందర్భంగా ఎన్ని గంటల పని దినంకై కదం కార్మికులు తొక్కిరన్నారు. మే 1న జరిగిన పోరాటానికి అమెరికా ప్రభుత్వం దిగివచ్చి ఎన్ని గంటల పని దినాన్ని అమలు చేసిన రోజే మే డే 1, ఆ అమరవీరుల మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ భారతదేశంలో పెట్టుబడిదారుల పాలనను అంతం చేసి, ఎర్రకోట పై ఎర్రజెండను ఎగరవేయటమే కార్మిక వర్గం యొక్క ప్రధానమైన కర్తవమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు సిపిఐ టౌను కార్యదర్శి సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాడాల బాల పేరు, ఆంజనేయులు, భీమయ్య, కవిత, రాములు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన అనుపటి నాగరాజు (29) అనారోగ్యం కారణంగా బుధవారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు, తన స్నేహితులు గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో మృత్యుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని తల్లి లక్ష్మమ్మకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడమోని శ్రీను, గుణిమోని ఎల్లయ్య యాదవ్, మేడమోని తిరుపతి, మేడమోని బాలకృష్ణ, మేడమోని చిన్న జంగయ్య, అంతటి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంతులుపై కేసు నమోదు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ఓ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని 20 ఏండ్ల యువతితో అసభ్యంగా ప్రవర్తించిన అదే గ్రామానికి చెందిన ఉ పాధ్యాయుడిపై బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు రెండు మూడు రోజులగా యువతి ప్రవర్తనలో వచ్చిన మార్పు పై అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ప్రశ్నించగా కీచక ఉపాధ్యాయుడి విషయం చెప్పింది. అభం శుభం తెలియని మానసిక స్థితి సరిగా లేని యువతితో అసభ్యంగా ప్రవర్తించిన 60 ఉపాధ్యాయుడురిటైర్మెంట్ కు దగ్గర ఉన్న వయస్సులో ఇదేం బుద్ధని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.

నవ తెలంగాణ- వంగూరు

శ్రీరామ నవమి పురస్కరించుకొని వంగూరు మండలంలోని శీర్షణగాండ్ల గుట్టపై ఐదు రోజులు జాతర సందర్భంగా తన తండ్రి సిలివేరు మల్లప్ప జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సిపిఐ జిల్లా నాయకులు సిలువేరు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు లేక మూడు రోజులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నామన్నారు. తన తండ్రి మల్లప్ప జ్ఞాపకార్థంతో ఎన్నో సంవత్సరాలుగా ఇలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నానని తెలిపారు.ఉచిత మందులతోపాటు బట్టలు కూడా పంపిణీ చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం ఆలయ చైర్మన్ రఘు ఈవో శ్రీనివాసరెడ్డి మేనేజర్ నిరంజన్ డాక్టర్ల సిబ్బంది తదితరులు ఉన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ బిజినేపల్లి

తన ముందు బైక్పై వెళ్తున్న వాహనదారులు ఇండికేటర్ వేయకుండా మలుపు తీసుకోవడంతో వేగంగా వస్తున్న బద్రీనాథ్ (24) అనే యువకుడు బైక్ అదుపతప్పి కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుర వారం ఉదయం మృతుడు మహబూబ్నగర్ జిల్లా వీరన్నపేట నుంచి నాగర్కర్నూల్కు బైక్ వచ్చాడు. బిజినేపల్లి మండలం పాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న టిఫిన్ సెంటర్లో లో టిఫిన్ చేసేందుకు బిజినేపల్లి మండలం గుడ్లనర్వ గ్రామానికి చెందిన మరో యువకుడు, ఖానాపూర్ గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు బైక్లను మలుపు తీసుకున్నారు. వేగంగా వస్తున్న మృతుడు వారిని గమనించి సడెన్గా బైక్ బ్రేక్లను వేయడంతో అదుపుతప్పి కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈఘటనపై మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు, బిజినపల్లి ఫిల్లింగ్ స్టేషన్ల లో పనిచేసే కార్మికులకు అగ్ని ప్రమాదాల నివారణ (ఎదుర్కోవచ్చునో) అను అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఫైర్ స్టేషన్ అధికారి ఇంజమూరి కృష్ణమూర్తి తెలిపారు. ఉదయము నాగర్ కర్నూల్ నల్లవెల్లి రోడ్డులోని భారత్ పెట్రోలియం స్టేషన్ కార్మికులకు, అనంతరం బిజినపల్లి లోని మల్లికార్జున ఫిల్లింగ్ స్టేషన్లో ఉన్న కార్మికులకు, అగ్నిమాపక కేంద్ర అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది ఆధ్వర్యంలో ఫీలింగ్ స్టేషన్లో అగ్ని ప్రమాదాల నుండి ఎలా జాగ్రత్త పడాలో అవగాహన కలిగించినట్లు పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సౌరబ్

- ఎన్నికల వ్యయసంబంధిత అంశాలపై పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చు.
- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ .



నవతెలంగాణ కందనూలు

జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ ఉదయ్ కుమార్ తన ఛాంబర్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ కు పుష్పగుచ్చాన్ని అంద జేశారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురు వారం జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకుల వివరాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వ్యయ పరిశీల కులలు నివాసముంటున్న కొల్లాపూర్ సోమశీల టూరిజం గెస్ట్ హౌస్ వద్ద ప్రతిరోజు ఉదయం 8:30 నుంచి ఉదయం 9:30, గంటల సమయంలో సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల సమ యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయా సంబంధించిన ఫిర్యాదుదారులు కలుసుకొని తమ ఫిర్యాదులను అందజేయొచ్చని ఆయన తెలిపారు. ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్ సెల్ నెంబర్ 80198-32010, కు ఫోన్ చేయవచ్చన్నారు. వ్యయ పరిశీలకులు నగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికెట్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని పరిశీలించి అందులో జరుగుతున్న సోషల్ మీడియా, పెయిడ్ ఆర్టికల్స్, న్యూస్ రికార్డింగ్లు, అభ్యర్థులు యాడ్స్ సంబంధించి సర్టిఫికేట్లు తదితర వివరాలను వ్యయపరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలియజేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక, ఇతర మాధ్యమా లలో వచ్చే రాజకీయ ప్రకటనలు నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదు లను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరి స్తున్నామని వివరించారు.సత్వర చర్యలు చేపడుతున్నట్లు... మోడల్ కండక్ట్ కోడ్ (ఎంసీసీ), గ్రీవెన్స్ కమిటీలను పరిశీలించి అందులో జరుగుతున్న పనుల వివ రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వ్యయ పరిశీలకులకు వివరించారు. అనంతరం వ్యయ పరిశీలకులు సౌరబ్, కలెక్టరేట్ లోని ఎఫ్ 14 సమావేశ మందిరంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ వ్యయ నోడల్ అధికారులతో వ్యయ అబ్జర్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వారు క్షేత్రస్థాయిలో నిర్వహి స్తున్న విధులపై అడిగి తెలుసుకోని, పలు సూచనలు అందజేశారు.

వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలి : కలెక్టర్

హీట్వేవ్ పెరుగుదలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ వైద్య మరియు ఆరోగ్య శాఖ లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... ఈసారి వేసవి తీవ్రత అధికంగా ఉంటుందని, ఏప్రిల్ నుంచి జూన్ మధ్యలో వేడిగాలు, వే సవి తాపం పెరగడంవల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చని భారత వాతా వరణశాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోందన్నారు. రాబోయే మూడు నెలల్లో దేశ వ్యాప్తంగా వేడి గాలులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని, సాధారణంగా వేడిగాలుల తీవ్రత ఒకటి నుంచి మూడు రోజులు ఉండాలి. కానీ ఈసారి మాత్రం మూడు నెలల్లో 10 నుంచి 20 రోజుల పాటు ఆ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణు లు అంటున్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ... జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సన్ స్ట్రోక్కు గురికా కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలు అనిపిస్తే ప్రజలెవరూ ఆందోళనకు గురి కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు, అత్యవసరం అయితే జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో హీట్వేవ్ చికిత్సల కోసం 20 బెడ్లతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ , ప్రోగ్రామ్ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ అచ్చంపేట

2024 పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, కార్మిక కర్షక వ్యతిరేక బీజేపీ పార్టీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ.. ఈ దేశ రైతాంగాన్ని దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికలవేళ వికసిద్భారత్, సుస్థిర అభివృద్ధి, రామరాజ్యం స్థాపన వంటి నినాదాలతో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు జిమ్మిక్కులు చేస్తుందన్నారు.దేశంలో కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేసిందని, నిత్యవసర వస్తువుల ధరలు , ద్రవ్యాబలు నిరుద్యోగం వంటి కీలక సమస్యలను కార్మికులను ఇతర ప్రజానీకాని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్థిక సమస్యలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకిక తత్వం సామాజిక న్యాయం అంటే కీలక సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయని , దేశ ఆర్థిక సార్వభౌమత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఓటును బాధ్యత తోను ఇండియా కూటమికి వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అందలం ఎక్కిస్తున్నారని రైల్వే రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ 109 రూట్ లను 150 యొక్క ప్రైవేటు రైళ్లకు అనుమతినిచ్చిందన్నారు.దేశంలోని 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఏడు కార్పోరేషన్లను విడగొట్టి రక్షణ రంగంలో ప్రైవేటీకరణ తెరలేపిందని ఆవేదన వ్యక్తపరిచారు. గత 15లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా సుమారు నాలుగు కోట్ల 90 లక్షల ఆదాయాన్ని సమకూర్చే పేరుతో ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచిందని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసిందన్నారు. జాతీయ బీమా సంస్థ ఎల్ఐసి వాటాలను ఐపీఓ ల పేరుతో అమ్మేందుకు తెగబడిందన్నారు.రైతుల ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభం గడిచిన పదేళ్లలో దేశం 1,3,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతాంగాని వ్యవసాయం నుండి దూరం చేసే కార్పొరేట్ వ్యవసాయని ప్రోత్సహించారని మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చిందని వారు అన్నారు. 2017లో మోడీ పార్లమెంట్లో చేసిన కనీస మద్దతు ధర హామీ పదేళ్లుగా అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేసిందని ఎరువులు విత్తనాలు పురుగు మందులను రైతులకు సకాలంలో అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.బిజెపి పాలన సామాన్యులకు కష్టాలు తెచ్చిపెట్టిందని ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హామీని ఇచ్చి మోసం చేసిందని , నిరుద్యోగత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని శ్రామికులు నిజవేతనాలు 20శాతం తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తపరిచారు. బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం గణనీయంగా 30% పెరిగిందని పేదల వాస్తవ ఆదాయం 11 శాతానికి పడిపోయిందని వారు అన్నారు.ప్రజలు ఈ దేశంలో రోజువారిగా ఎదుర్కొంటున్న సమస్యలకు విధానాలకు రాజకీయాలకు అవినాభా సంబంధం లే ఉంది కార్మిక వర్గ ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కావాలంటే బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఈ విధానాలను అమలు చేస్తున్న బిజెపిని ఓడించాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్యులకు శతకోటీశ్వరులకు మధ్య పోటీగా జరుగుతున్నాయని కార్మిక వర్గానికి ప్రజలకు ఇది పరీక్ష సమయం రాష్ట్రంలోని కార్మికుల ఉద్యోగులు బిజెపి మోసపూరిత వాగ్దానాలు ప్రలోభాలు భావోద్వేగాలకు గురికాకుండా చైతన్యం ప్రదర్శించాలని సిపిఎం పార్టీ కోరుతున్నదన్నారు. మతోన్మాదా కార్పొరేట్ బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని ఇండియా టీం కూటమి అభ్యర్థులను గెలిపించాలనిసీపీఐ(ఎం) పిలుపునిస్తున్నదన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, బి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శంకర నాయక్, మల్లేష్, నరసింహ , ఈశ్వర్, అశోక్, శివ, వర్మ , నాగరాజు కాశన్న, కృష్ణయ్య ,భాస్కర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్ ల ఆస్తులపై విచారణ చేయాలి : గిరిజన సంఘం

నవతెలంగాణ -అచ్చంపేట



నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ల స్థిరాస్తులు, చర ఆస్తులపై విచారణ చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ చేశారు. గురువారం పైన నవతెలంగాణ తో మాట్లాడారు. హాస్టల్లో విద్యార్థుల సంఖ్య పరిమితంగా ఉంటే ఆన్లైన్లో అధికంగా చూపిస్తూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని, ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఏడాది తన ఆస్తుల వివరాలను తన పై అధికారికి జిల్లా కలెక్టర్ నివేదిక ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలు కావడం లేదన్నారు. హాస్టల్లో పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కనిపించకపోవడంతో వార్డెన్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అచ్చంపేట నియోజకవర్గం లో ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న ప్రభుత్వ వాడెను వివరాలను సేకరించి ఇన్కంటాక్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 10 ఆశ్రమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టల్లో 8 ఉన్నాయి. అదేవిధంగా బీసీ సంక్షేమ హాస్టల్ నాలుగు వసతి గృహాలు ఉన్నాయి రెండు కాలేజీ హాస్టల్లో ఉన్నాయి. ఎస్సీ సాంఘక సంక్షేమ హాస్టల్లో పది హాస్టల్లో ఉన్నాయి. పేద విద్యార్థులు ఇంటికాడ ఆర్థిక పరిస్థితులు బాగాలేక హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారంగా భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా నాసిరికమైన భోజనం పెడుతూ ప్రభుత్వ సొమ్ముకు దోచుకుంటున్నారని ఆరోపించారు. త్వరలోనే అక్రమ ఆస్తులు ఉన్న వార్డెన్ లనుగుర్తించి కలెక్టరుకు, ఇన్కంటాక్స్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి 9,63,750 చెక్కును అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఇన్సూరెన్స్ ఉంచుకుంటే వారి కుటుంబానికి ఎంతో భరోసామిసదని శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గురువారం జరిగిన సమావేశానికి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఈడీ శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకోవాలని ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకుంటే ఇన్సూరెన్స్ చేయించుకున్న వారికి అనారోగ్యంతో గాని, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు ఇన్సూరెన్స్ పాలసీ వలన లాభం జరుగుతుందన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన శ్రీరామ ఫైనాన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ చేయించిన ఎండి జాఫర్ అనే వ్యక్తి ఇటీవల కాలంలోనే శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలో 54500 చెల్లించి పాలసీ చేయించుకున్నారు. జాఫర్ అనే వ్యక్తి ఇటీవల కాలంలోనే ఇన్సూరెన్స్ చేయించుకున్నాడని, దురదృష్టవశత్తు గుండెపోటుతో మరణించాడు.

విషయాన్ని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన ఏజెంట్ అతని పూర్తి వివరాలను తెలుపగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వెంటనే స్పందించి అతని భార్య అయినా జులేఖ బేగంకు గ్రామ పెద్దల, నాయకుల సమక్షంలో 9,63,750 చెక్కును శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఈడి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఆర్ఎం శ్రీహరి రావు, మేనేజర్ రాజేష్ కుమార్, డివో హుస్సేన్, బీడీఈ రాజు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ మెరుగు రాజు, ఎంపీటీసీ శశికళ శివశంకర్, మాజీ ఎంపీటీసీలు దండు నరసింహ, బద్య నాయక్, ఉన్నారు.

మల్లు రవి విజయానికి మద్దతుగా కరపత్రాల ఆవిష్కరణ

- డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి మొదటి నామినేషన్ వేసిన అనంతరం పిసిసి డాక్టర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య మల్లురవి విజయానికి మద్దతుగా తయారుచేసిన కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి టీపీసీసీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి సి ఆర్ జగదీశ్వర్ రావు చేతులమీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. మల్లు రవి గెలిపే ధ్యేయంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలిసి మల్లు రవి విజయానికి దోహదపడతానని అన్నారు. ఈ కరపత్రాల విడుదల సందర్భంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోళ్ల బుల్లోరా , ఆటో ఢీ: ఒకరు మృతి

- ముగ్గురి మహిళలకు గాయాలు.

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

పెద్ద కార్పాముల ఆటోలు ముగ్గురు మహిళలను ఎక్కించుకొనీ పెద్దకొత్తపల్లి కి వస్తుండగా ఆటోను కోళ్ల బొల్లోరా అతివేగంగా అజాగ్రత్తగా నడపడంవల్ల ఆటోను ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ నరసయ్య(34) మృతి చెందగా ముగ్గురు మహిళలకు గాయాలు తగిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం పెద్దకర్పాముల నివారులోని బాల పీర్ల దగ్గర చోటుచేసుకుంది. పెద్దకొత్తపల్లి ఎస్సై వి. సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామం నుంచి దినచర్యలో భాగంగా ఆటో నడుపుతున్న నరసయ్య తన ఆటోలో ముగ్గురు మహిళలను ఎక్కించుకొని పెద్దకొత్తపల్లి గ్రామానికి వస్తుండగా బావా పల్లి గ్రామానికి చెందిన యజమాని కోళ్ల వెంకట్ రెడ్డి కోళ్ల బుల్లోరా వెనకనుంచి అతివేగంగా అజాగ్రత్తగా వస్తు ముందల వస్తున్న ఆటోను ఢీకొట్టగా ఆటో అదుపుతప్పి చెట్టుకు గుద్దుకొన పక్కన ఉన్న గోతిలో పడిందని, ఆటో డ్రైవర్ నరసయ్య పక్కనే ఉన్న రాయికి తగలడంతో తలకు గాయాలయితే తీవ్ర రక్తస్రావం జరిగిందని అదేవిధంగా ముగ్గురు మహిళలకు గాయాలు అయ్యాయని ఎస్ఐ సతీష్ తెలిపారు. వీరిని108లో నాగర్కర్నూల్ ఏరియా హాస్పిటల్ కి తరలించగా ఆటో డ్రైవర్ నరసయ్య చికిత్స పొందుతూ మృతి చెందిగా ముగ్గురు మహిళలు క్షేమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతునికి ఒక పాప ఉందని, మృతుని భార్య రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ కేదారేశ్వర ఆలయం అదేవిధంగా మండల పరిధిలోని కంసాన్పల్లి శ్రీరామ గట్టుపై భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉప్పునుంతల మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆలయం వద్ద మొట్టమొదటిసారిగా నూతన రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని లాగి భక్తులను ఉత్తేజపరిచారు. అనంతరం కంసాన్పల్లి శ్రీరామ గట్టు పై స్థానిక నాయకులు కమిటీ సభ్యులు ఆయన సన్మానించారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు.టన్ను, రెండు టన్నుల బండల పోటీలు గురువారం ,శుక్రవారం కొనసాగనున్నాయి.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ట సరితా రెడ్డి, మండల నాయకులు కట్ట అనంత రెడ్డి, ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహారెడ్డి, ప్రశాంత్ రెడ్డి,తిరుపతయ్య, రామచంద్రయ్య కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల ప్రజలు, మారుమూల ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఆసక్తితో ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



దరఖాస్తులకు ఆహ్వానం

నవ తెలంగాణ కందనూలు

జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహి ంచుటకు వ్యాయామ పాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానంజిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ వారి ఆదేశానుసారము మరియు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్), జిల్లా యువజన మరియు క్రీడా శాఖ నాగర్ కర్నూల్ జిలా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతములో తేది:01-05-2024 నుండి తేది:31-05-2024 వరకు వేసవిలో నిర్వహించే సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరారు. ఇతర వివరములకు యం.జే. అమరేశ్వర్ రావు, సెల్ ఫోన్ నెం. 9059174909 లను సంప్రదించగలరు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్



కోస్గి : నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనుల్లో వేగం పెంచుకుంటున్న నేపథ్యంలో మాజీ మున్సిపల్ మేకల శిరీష రాజేష్, మాజీ ఎంపీటీసీ మేకల రాజేష్, కోఆప్షన్ సభ్యులు ఓం ప్రకాష్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డిహైదరాబాద్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నిబంధనలకు లోబడి ఉంటామని అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, కౌన్సిలర్లు ఈ దిస్, భాను నాయక్, మాస్టర్ శ్రీనివాస్, బాలేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జరాములు, టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, నాగులపల్లి నరేందర్, రాష్ట్రం బాలరాజ్, బాల్రాజ్, వెంకటయ్య, సలీం, ఇజాజ్, కలీం, హాజీ భాయ్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్వర్లు

నారాయణపేటటౌన్ : రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ సహకారంతో కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 2024 మే 1 నుంచి 31 వరకు 14 ఏళ్ల లోపు బాల బాలికలకు వివిద క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన , క్రీడాశాఖ అధికారి ఎస్.వెంకటేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తమ ప్రగతికి సంబందించిన ధ్రువపత్రాల కాపీలను జతపరచాలని పేర్కొన్నారు. ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు క్రీడాంశం, ప్రదేశం, క్రీడా వివరములు, మొబైలు నెంబర్ దరఖాస్తులో తెలపాలని అన్నారు. దరఖాస్తులు జిల్లా యువజన క్రీడల కార్యాలయం, మినీ స్టేడియం నారాయణపేట నందు ఏప్రిల్ 23 తేదీ లోగా సమర్పించాలని తెలిపారు. మిగితా వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9490409900 ను సంప్రదించాలని కోరారు.

నీటి ఇబ్బందులు తలెత్తకుండా ..
అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రస్తుత పరిస్థితిలో తాగునీటి సరఫరా అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా పరిషత్, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పనులను గట్టు, అయిజ, మనోపాడు, ఇటిక్యాల మండలంలోని గ్రామ పంచాయితీల వారీగా పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి, పూర్తి కావలసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, ఎంత సరఫరా చేస్తున్నాము అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద తాగునీటి సరఫరా కోసం చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాలలో ప్రత్యమ్నయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్.ఈ. జగన్ మోహన్ రెడ్డి, ఏంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డిఆర్డిఓ నర్సింగరావు, డి. పి. ఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవో లు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలి

- అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గృహాలు, వ్యాపార సముదాయాలు నిర్మించేవారు ఐఎస్ఐ మార్క్ ఉన్న విద్యుత్ పరికరాలను వాడాలని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి దాస్ సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపకశాల సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రమాదంలో ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణ నష్టం జరగకుండా కాపాడుట ప్రధాన కర్తవ్యం అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 101కు సమాచారం మీ పేరు ఫోన్ నెంబర్, ప్రమాదం జరిగిన ప్రదేశం అడ్రస్ ఇవ్వాలన్నారు. గృహాలలో వంటింటిలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలని ఉపయో గించాలన్నారు. వంటింటి క్రింద పై భాగాలలో గాలి వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని గ్యాస్ లీక్ అవుతున్నట్టు సమాచారం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్ నిలిపివేయాలన్నారు. ఆ సమయంలో ఎలక్ట్రిక్ స్విచ్లు వేయరాదని తెలిపారు. గోదాంలో గిడ్డంగులు తాత్కాలిక నిర్మాణాలు పందిళ్లలో జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు జాగ్రత్త వహించి గడ్డివాములను ఒకే చోట కాకుండా కనీసం 30 అడుగుల దూరంలో వేసుకోవాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది గౌస్ పాషా, రామ్ దాస్, లక్ష్మీ నాయక్, ప్రకాష్‌రెడ్డి, బుగ్గన, నాగరాజు, రాజశేఖర్ మైనుద్దీన్, శంకర్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ధర్నా..



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతున్నాయని ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్‌కు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహించి పట్టణ మహిళలు గురువారం ధర్నా చేపట్టారు. గద్వాల పట్టణంలోని 9వ వార్డులో కొంతమంది స్థలాన్ని ఆక్రమించడంతో డ్రైనేజీ నీరు ముందుకు వెళ్లక ఇళ్లల్లోకి చేరుతున్నాయని మహిళలు ధర్నా నిర్వహించారు. గద్వాల నుంచి ధరూర్ వెళ్లే రోడ్డులో రాఘవేంద్ర కాలనీ సమీపంలో మహిళలు ధర్నా నిర్వహించడంతో వాహనదారులకు ఇబ్బంది ఏర్పడింది.

బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామాలు..!

- వినతిపత్రాలు అందించిన ఫలితం శూన్యం
- ఇబ్బందుల్లో ప్రయాణికులు, విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం అంటున్న అధికారులు
- బస్సులు ఎందుకు వేయటం లేదని ప్రశ్నిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు
- బస్సు సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజల వేడుకోలు



ఊట్కూర్ : మండలంలోని పలు గ్రామాలు ఇప్పటి వరకు బస్సు సౌకర్యం లేకపోవటంతో ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించే పరిస్థితి మండలంలో చోటు చేసు కుంది. సంవత్సరాల తరబడి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసే పరిస్థితి నెలకొంది. ఒకపక్క ప్రజల సౌకర్యాల కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం గా ఉంటుందని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని ఆర్టీసీ అధికారులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నా.. మరోపక్క గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రయా ణికులు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రైవేట్ వాహనాలే దిక్కు అని అంటున్నారు. ప్రైవేట్ వాహనాల కోసం గంటల తరబడి ఎదురుచూసి ప్రయాణించే పరిస్థితి నెలకొన్నదని ప్రయాణికులు వాపోతున్నారు. మండలంలోని ఓబ్లాపూర్ గ్రామానికి నారాయణపేట నుంచి ఊట్కూర్ మక్తల్‌కు, బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నపొర్ల గ్రామానికి సౌకర్యం గతంలో ఉండేదని దాదాపు 5. 6 సంవత్సరాల నుంచి గ్రామానికి బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రయాణించే పరిస్థితి నెలకొంది. నేరుగా హైదరాబాద్‌కు వెళ్లడానికి బస్సు సౌకర్యం గతంలో ఉండేదని ప్రస్తుతం బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు లేకపోలేదు. పెద్ద పొర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు రాస్తారోకో, ధర్నా గ్రామాలు చేసిన ఫలితం లేకుండా పోయిం దని ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇటు ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి లేదా దాదాపు రెండు కిలోమీటర్ల నడిచి వెళ్లి కొల్లూరు గేట్ వద్ద బస్సుల కోసం ఎదురుచూసి ప్రయాణించే పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు వాపోతున్నారు జిల్లా కేంద్రానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వల్లంపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు కొంతమంది సొంత వాహనాలు , మరికొందరూ సొంత వాహనాలు లేని వారు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయిస్తున్న పరిస్థితి. మరికొందరు కాలినడక వెళ్లే పరిస్థితి ఏర్పడింది. మల్లేపల్లి , నాగిరెడ్డిపల్లి ,ఎడవల్లి, బాపూర్ , నిల్ గుర్తి , కొత్తపల్లి , కొల్లూరు , సమస్తాపూర్ తదితర గ్రామాలకు బస్సు సౌకర్యంకు నోచుకోవడంలేదు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి వచ్చిన పాలకులకు అనేకసార్లు వేడుకున్న పాలకులు, అధికారులు వింటున్నారు తప్పా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు , పాలకులు స్పందించి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

ఇబ్బందుల్లో విద్యార్థులు..

గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో చదువుల నిమిత్తం నారాయణపేట, మక్తల్‌కు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు తప్పడంలేదు. గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది.సకాలంలో కళాశాలలకు చేరుకోలేని పరిస్థితి దాపురించిందని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. నిత్యం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులు పేర్కొంటున్నారు. బస్సు సౌకర్యం కల్పిస్తే బస్సు పాస్ సౌకర్యం ఉండటంతో కొంత మేరకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉంటుందని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం..

బస్సు సౌకర్యాలు కల్పించాలని అనేకసార్లు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన నేటి వరకు తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించలేదని పెద్దపొర్ల , కొల్లూరు గ్రామాల ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు తప్పా బస్సు సౌకర్యం కల్పించడం లేదని గ్రామస్తులు వాపో తున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి..



బస్సు సౌకర్యాలు లేని గ్రామాలకు ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాలు కల్పించాలి. బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పరీక్షల సమయం ఉంది ..బస్సు సౌకర్యాలు లేని గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యాలు కల్పించాలి.

– నరహరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

వినతి పత్రాలు అందించిన ఫలితం శూన్యం..



సౌకర్యం కల్పించాలని అధికారులు, నాయకులకు వినతిపత్రాలు అందించిన ఫలితం శూన్యం. బస్సు సౌకర్యం లేకపోవడంతో అటు విద్యార్థులకు ఇటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

– ఈశ్వర్, పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు

అపరిష్కృతంగా ఉద్యోగుల సర్వీస్ రూల్స్

- పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అపరిష్కృతంగా ఉన్నాయని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. సర్వీస్ రూల్స్ అమలుకు నోచుకోక పోవడంతో విద్యా శాఖలో ఎంఈఓ, డైట్ లెక్చరర్స్, డీఈఓ పోస్టులు 95 శాతం ఖాళీగా ఉన్నాయన్నారు. దీనివల్ల పర్యవేక్షణ కొరవడి విద్యాభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యా యులు లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ 2018 రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా జరగడం వల్ల సర్వీస్ రూల్స్ రూపొందించడం సులభమని దీని ఏర్పాటుకు కృషి చేయాలనీ కేంద్ర ప్రభుత్వాధికారి మాణిక్ రాజు కన్నాన్ని పీఆర్‌టీయూటీఎస్ సంఘం పక్షాన కోరడం జరిగిందన్నారు. మల్టీజోన్ - 2లో జీహెచ్ఎం, ఎస్ఏ విభాగాల పదోన్నతులు బదిలీలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నందున ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను మం జూరు చేయాలని కోరారు. ప్రస్తుతం పదవీ విరమణ పొందు తున్న ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల రూపంలో ఇస్తామనడం బాధాకరమని పీఆర్‌టీయూటీఎస్ సంఘం ఖండిస్తుందన్నారు. పదవీ విరమణ ప్రయోజనాలను నగదు రూపంలో ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారా లన్నారు. దీని పట్ల అశ్రద్ధ చేస్తే సంఘ పక్షాన ఆందో ళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. పాఠశాలలకు ఉచిత విద్యుత్, పారిశుద్ధ కార్మికుల నియామకం హర్షించదగ్గ విషయమన్నారు. రెసిడె న్షియల్ స్కూల్లో సమ్మర్ క్యాంపులకు సంబంధించిన ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. టెట్ ఎగ్జామ్ క్వాలిఫై కి సంబంధించి ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి 5 సంవత్సరాలు అర్హత ఉండేలా విలాగేషన్ ఉత్తర్వులు ఇవ్వాలని కూడా కోరినట్లు తెలిపారు. అలా లేని పక్షంలో టెట్ రద్దుకై పీఆర్‌టీయూటీఎస్ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దుకై చర్యలు చేపట్టారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం సీపీఎస్ రద్దుకు కట్టుబడి ఉందని ఆశిస్తున్నామన్నారు. సీపీఎస్ రద్దుకై చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ వాళ్లకు పాత పెన్షన్ విధానానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గౌరవాధ్యక్షులు నర్సింహారెడ్డి, పత్రిక సంపాదకులు పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏబేలు, శివశంకర్ రెడ్డి, ప్రభాకర్, సలాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పార్వతీపరమేశ్వరుడి జాతరోత్సవాలు

- ఐదురోజుల పాటు జరగనున్న ఉత్సవాలు
- ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు



క్రిష్ణ : నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని చెగుంట గ్రామంలో వెలసిన పార్వతిపరమేశ్వరుడి జాతర మహోత్సవాలు శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏటా ఉగాది తర్వాత జరిగే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఉత్సవాల్లో మూడురోజుల పాటు స్వామివారికి ఉదయం 4 గంటల నుంచి ఆలయ ప్రధాన అర్చ కులు డాక్టర్ క్షీరాలింగేశ్వర మహాస్వామిలవారు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రుద్రాభిషేకంతో ప్రారంభించి కుంకుమార్చన, మహా మంగళహారతి, ఇతర ప్రతిరోజూ స్వామివారి విశేష అలంకరణ పూజ లు కొనసాగుతాయి. భక్తులు ప్రత్యేక అర్చనలు చేయించుకుని మొక్కుబడులను చెల్లించు కుంటారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి శుక్రవారం సాయంత్రం ప్రబోత్సవం, అదేరోజు రాత్రి భక్తి గీతాలతో భజన పదాలు సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు, జ్యోతులతో వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల ముందే ప్రత్యేకమైన గుడారాలు ఆటలకు సంబంధించిన, సామాగ్రిలకు సంబంధించిన, అలంకరణ సామగ్రీలు, స్వీట్ దుకాణాలు తదితర గుడారాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు తేరును రకరకాల పూలతో అలంకరించి స్వాములవారు రథనికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహిస్తారు. డాక్టర్ షేర్ లింగేశ్వర స్వాముల ఆశీర్వచనం సాయంత్రం ఏడు నుంచి ప్రారంభం తదనంతరం రాత్రంతా సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులకు అన్నదానం ,అన్ని రకాల వసతులను కల్పించడం జరిగిందని అర్చకులు తెలిపారు. భక్తులు పిల్లల మర్రి చెట్టుకు టెంకాయతో కట్టి తమ కోర్కెలు నెరవేరాలని మొక్కుకుంటారు. కైలాస కట్టే పైన ఒక్క నిద్ర చేస్తే తనలో ఉన్న బలహీన క్రియలు దుష్టశక్తులు మాయమైపోతాయని భక్తుల నమ్మకం.

మద్యం పట్టివేత ..



మక్తల్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కటికే ఫయాజ్ తండ్రి కటికే రాజా అనే వ్యక్తి మక్తల్ నుంచి గుడిగండ్లకు అక్రమంగా మద్యం తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు మక్తల్ శివారులో అతని వద్ద 15.97 లిక్కర్ వాటి విలువ 14,820 రూ. లిక్కర్ పట్టుకొన్నారు. కుమ్మరి లక్ష్మణ్ తండ్రి బుచ్చన్న బొందల కుంట గ్రామానికి చెందిన వ్యక్తి మక్తల్ నుంచి బొందలకుంట గ్రామానికి మద్యం తరలిస్తుంటే మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతని వద్ద నుంచి 9.77 లీటర్లు. వాటి విలువ 5,790/- రూ ఉంటుందని పేర్కొన్నారు. అట్టి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కటికే ఫయాజ్, కుమ్మరి లక్ష్మణ్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు అక్రమంగా మద్యం, నగదు, తదితర విలువైన వస్తువులు రవాణా చేయరాదని, ఒకవేళ అలా చేస్తే వాటిని సీజ్ చేయనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు.

పని ప్రదేశంలో ..
కనీస సౌకర్యాలు కల్పించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి



ఊట్కూర్ : ఉపాధి ప్రదేశంలో తాగునీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం అమలయే పనులను ఎంపిక చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ కోరారు . మండలంలోని బిజ్వార్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు జరిగే ప్రదేశానికి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం, టెంట్ సౌకర్యం లేని విషయాన్ని గమనించడం జరిగిందన్నారు . పని ప్రదేశంలో పని చేసే వాటిని పరిశీలించగా గట్టి మొరం భూమి కావడంతో కనీస వేతనం వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. గతంలో రూ. 45 రూపాయల నుంచి రోజుకు 80 రూపాయలు మాత్రమే వచ్చిన కూలీలు కూడా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. తీవ్రమైన ఎండలో పనిచేసినప్పుడు కనీస వేతనం రావటం లేదని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి గిట్టుబాటు అయ్యే చెరువులో పూడిక తీత లాంటి పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.600లు చెల్లించాలని, 200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.600లు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శివప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని ఎడవల్లి గ్రామంలో భాస్కర్ - చందనల వివాహానికి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు , గ్రామ పెద్దలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రౌండ్ స్కూల్ కాంప్లెక్స్‌ను గురువారం గెజిటెడ్ హెడ్మాస్టర్ వేణు గోపాల్ పరిశీలించారు. సంగ్రహణాత్మక మదింపు - 2 పరీక్ష రాసే విద్యార్థుల జవాబు పత్రాలను పరిశీలించారు. గదులను సందర్శించి ప్రశ్నపత్రాన్ని విద్యార్థులు బాగా చదివి సరియైన జవాబులు రాయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల జాజాపూర్ లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కనకప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణంగౌడ్, హెచ్. భానుప్రకాష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఉమ్మడి మహబూబ్‌నగర్
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

'కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం'



నవతెలంగాణ-మర్పల్లి

చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ మండలాధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఘనాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎర్రోళ్ల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, రాజేష్, దామస్తాపూర్ మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ ఘనాపూర్ బూత్ కమిటీ, రాము, శేఖర్ కోశాధికారి, జగన్నాథం, కృష్ణ, అంజయ్య గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జిగా కోటపల్లి రాజు



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోటపల్లి రాజు కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ ఇన్‌చార్జిగా ఎన్నికయ్యారు. పీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రీతం నగరి నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా కోటపల్లి రాజు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రీతం నగరికి కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు పర్యాయాలుగా చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేశానని గుర్తు చేశారు. రానున్న ఎంపీ ఎలక్షన్లలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శంకరయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పర్యటించి పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

పాలమూరులో హోరాహోరీ

ప్రచారంలో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు

- వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యత
- దీర్ఘకాలిక తాగు, సాగు నీటి సమస్యపై హామీల్లేవ్..
- గెలుపోటములను నిర్ణయించనున్న మహిళా ఓటర్లు
- నేడు మహబూబ్‌నగర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి రాక

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం కీలకంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చల్లా వంశీచందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నుంచి డీకే అరుణ పోటీలో ఉన్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం నేటికీ తాగునీరు సాగునీరు సమస్య తీవ్రంగా ఉంది. కానీ, అభ్యర్థులు ప్రధాన అంశాలను పక్కనబెట్టి వ్యక్తిగత విమర్శలకి అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపు ఓటములను నిర్ణయించే మాత్రం మహిళా ఓటర్లే.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి రాష్ట్రంలోని కాకుండా దేశ రాజధాని ఢిల్లీలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఇక్కడి నుంచి గెలుపొందిన వ్యక్తులు తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి రాష్ట్రం సాధించినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ నియోజకవర్గంలోకి ప్రాతినిధ్యం వహించారు. జైపాల్ రెడ్డి, మల్లికార్జున్ ఇక్కడి నుంచి గెలుపొంది కేంద్ర మంత్రులుగా పనిచేశారు. ఇక్కడ ప్రతి ఎన్నికల్లోనూ పాలమూరు కరువును పోగొడతామని, ఉపాధి అవకాశాల కోసం భారీ పరిశ్రమలు నెలకొల్పి వలసలను నివారిస్తామని హామీలిచ్చారు తప్ప దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పార్టీలు విఫలమయ్యాయన్న విమర్శలున్నాయి. ఈసారి కూడా తాగు, సాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారమైన ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని గంటాపథంగా చెప్పడం లేదు.

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా అంశంపై మూడు పార్టీల అభ్యర్థులు స్పందించకుండా వ్యక్తిగత విమర్శలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. భూత్పూర్ మండల కేంద్రంలో గతంలో మూడుసార్లు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న ప్రధాని మోడీ, మాజీ సీఎం కేసీఆర్ 'పాలమూరు- రంగారెడ్డికి' జాతీయ హోదా తెస్తామని ప్రకటించారు కానీ నెరవేరలేదు.

ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో ఈ ఏడు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడ్డాయి. దాంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందన్న ధీమాలో ఉన్నారు. పైగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కూడా ఈ పార్లమెంటు నియోజకవర్గంలోనే ఉండటం గెలుపుకు కలిసొస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే రెండు భారీ బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి పాల్గొని పార్టీ శ్రేణులను ఎన్నికల పోరాటంలోకి దింపారు.

సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటివరకు క్యాడర్లో జోష్ నింపేందుకుగాను భారీ సభలు పెట్టలేదు. వాహనాల ద్వారా ప్రచారం ప్రారంభించారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మాజీ మంత్రిగా, గద్వాల ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్నా సొంత పార్టీ నాయకులే సహకరించడం లేదన్న చర్చ సాగుతున్నది. రెండు సార్లు మక్తల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి బలమైన ఓటు బ్యాంకు సాధించిన వ్యక్తి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఓటు బ్యాంకు బలంగా ఉన్నప్పటికీ పనిచేయడానికి క్యాడర్ కరువయ్యారు. మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బీజేపీకి క్యాడర్ లేదు. కేవలం మోడీ ఫొటో పెట్టుకుని ప్రచారం సాగిస్తున్నారు.

మహిళా ఓట్లే కీలకం..

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 16,75,292ఉండగా, అందులో 18 వేల ఓట్లకు పైగా మహిళలు ఉన్నారు. ఈసారి ఎన్నికలలో ప్రధానంగా కొత్త ఓటర్లు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపుతారని చర్చ సాగుతోంది. అయినప్పటికీ గెలుపు ఓటములను నిర్ణయించేది మాత్రం మహిళలు కావడం విశేషం. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఫ్రీ ప్రయాణం సౌకర్యం కల్పించడంతో మహిళా ఓటర్లు ఎక్కువ శాతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారని పార్టీ బలంగా నమ్ముతున్నది. గురువారం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ నామినేషన్ వేశారు. 19వ తేదీన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీ చందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్టు పార్టీ వర్గాలు ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ తేదీని ఇప్పటికీ ప్రకటించలేదు.

దీర్ఘకాలిక సమస్యలు..

కృష్ణానది ఈ నియోజకవర్గంలోకి ప్రవేశించి పక్కనుంచి వెళ్తున్నా తాగునీటికి, సాగు చేసుకోవడానికి నీరందని పరిస్థితి ఉంది. దీని పరిష్కారానికి ఇప్పటికీ పాలకులు ప్రణాళికలు రూపొందించడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఎత్తు పెంచి నీటి సామర్థ్యాన్ని పెంచుతామన్నా పరిష్కారం కాలేదు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాలకు సాగు, తాగునీటి కోసం ఐదు సంవత్సరాల కిందట పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినా 60శాతం పనులు కూడా పూర్తి కాలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జీవో ఇచ్చినప్పటికీ రాష్ట్రం ఏర్పడిన వెంటనే బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టేసింది. ప్రస్తుతం జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో ఇటీవల రూ.450 కోట్లతో ఆ పథకానికి శంకుస్థాపన చేశారు. పనులు వేగంగా జరిపి రెండు సంవత్సరాల్లోనే నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దివిటిపల్లి ఐటీ కారిడారులో కాలుష్యం వెదజల్లే అమరరాజా కంపెనీని ఎత్తేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చేస్తున్నారు. ప్రజలకు ఉపాధి కల్పించే పరిశ్రమలు రావాలి తప్ప ఉన్న అవకాశాలను తుడ్చివేసే పరిశ్రమలు వద్దంటూ ఈ ప్రాంతా యువత కోరుకుంటున్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది



- మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు

నవతెలంగాణ-బోడుప్పల్

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పీర్జాదిగూడ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు అన్నారు. గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ ప్రోగ్రాం' (SVEEP-2024) RP స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ అధికారులకు, మెప్మా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు కలిగి ఉన్న వారే ప్రజాస్వామ్యంలో రాజులు, రాణులు అన్నారు. ఓటును తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోని ఎన్నికల్లో భాగస్వాములయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగర పరిధిలోని పర్వతాపూర్ డబుల్ బెడ్రూం సముదాయాల వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు అనీల్, వార్డు ఆఫీసర్లు, పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే వ్యక్తినే గెలిపించండి



- బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చే రాజకీయ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిని ఆదరించాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు, బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రామంతాపూర్ ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇస్తే మల్కాజిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధం జోత్స్న నాగేశ్వరరావు, ముస్తాక్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, శ్రీకాంత్ గౌడ్, జానకి, జంగయ్య, సంధ్య, లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి



నవతెలంగాణ-తాండూరురూరల్

ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన కరణ్ కోట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన మాల మల్లేష్(35) గ్రామం నుంచి నారాయణపూర్ మీదుగా తాండూర్‌కు వెళ్తుండగా నారాయణపూర్ రైల్వే గేట్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మీద పడటంతో ప్రమాద స్థలంలోనే మృతిచెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పోచమ్మ గుడి నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి



- ఆలయ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య గౌడ్, కార్పొరేటర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-జవహర్‌నగర్

పోచమ్మ గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేవాలయాల నిర్మాణంలో తన పూర్తి సహకారం ఉంటుందని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి పనులను దేవాలయ కమిటీ అధ్యక్షుడు దొంతగాని సాంబయ్య గౌడ్‌తో కలిసి డివిజన్ కార్పొరేటర్ పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రెటరీ ప్రతాప్ చారీ, ట్రెజరర్ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సుశీల, సత్యనారాయణ, రాధాకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.



తాండూరు మండలం గౌతపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి గురువారం చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, రమేష్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తాండూరు రూరల్

చలో భువనగిరి

తరలి వెళ్లనున్న రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) శ్రేణులు





- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్
- భువనగిరి పట్టణంలో భారీ రోడ్ షో
- పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

భువనగిరి పార్లమెంటు స్థానానికి నామినేషన్ల స్వీకరణ ఘట్టం ప్రారంభమైంది. ఈ నెల19న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాహంగీర్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) భారీ ప్రదర్శనకు పిలుపునిచ్చింది. భువనగిరి పార్లమెంటు స్థానంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి భారీ స్థాయిలో సీపీఐ(ఎం) శ్రేణులు, ప్రజలను తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నామినేషన్ సందర్భంగా నిర్వహించనున్న భారీ రోడ్ షో, అనంతరం బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా కమిటీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇప్పటికే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి హంగీర్‌ను గెలిపించాలని కాంక్షిస్తూ సీపీఐ(ఎం) శ్రేణులు, ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. తాము గెలిస్తే చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మూసి పరివాహక ప్రాంత సమస్యను ప్రధాన ఎజండా ప్రజల ముందుకు ఉంచుతున్నారు. అందుకోసం గతంలో సీపీఐ(ఎం) నిర్వహించిన పాదయాత్ర వివరాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజా క్షేత్రంలో నిలిచే అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఈ తరుణంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రెండవ రోజున నామినేషన్ దాఖలు చేసి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు. అందుకు ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు, జనగామ, నకిరేకల్, తుంగతుర్తి, మునుగోడు నియోజక వర్గాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిస్తున్నారు.

విస్తృత ప్రచారానికి రోడ్ మ్యాప్

నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రజాక్షేత్రంలో ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి పర్యటన వివరాలను ఆ పార్టీ ప్రకటించింది. ఈ నెల 21వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం నుంచి అభ్యర్థి ప్రచారం ప్రారంభం కానుంది. 22న మునుగోడు, 23న ఆలేరు, 24న జనగామ, 25న ఇబ్రహీంపట్నం, 26న భువనగిరి, 27న నకిరేకల్ నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జాహంగీర్ పర్యటించనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు.

రేపు ఈసీఐఎల్ చౌరస్తాలో బహిరంగ సభ

- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీని ఓడిద్దాం, ప్రజాస్వామ్యం, దేశం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ రేపు ఈసీఐఎల్ చౌరస్తాలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం గురువారం తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ దేశ ప్రజానీకాన్ని, కార్మికవర్గాన్ని బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల వేళ వికసిత్ భారత్, సుస్థిర అభివృద్ధి, రామరాజ్య స్థాపన వంటి నినాదాలతో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు జిమ్మిక్కులు చేస్తున్నదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నిర్లక్ష్యం చేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి కీలక సమస్యలను, కార్మికులను, ఇతర ప్రజానీకాన్ని చుట్టుముట్టాయన్నారు. కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు దేశ ప్రజలు ప్రజాస్వామ్యం, ఫెడరల్ స్ఫూర్తి, రాజ్యాంగ హక్కులు, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి కీలక సవాళ్ళు ఎదుర్కొంటున్నారనీ, ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్ర, జిల్లా కార్మికవర్గం తమ ఓటును బాధ్యతతోనూ, విచక్షణతోనూ వినియోగించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కోరుతున్నట్టు తెలిపారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి మోడీ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందనీ, దీని ప్రభావం తెలంగాణలోని రైతాంగంపై తీవ్రంగా పడనున్నదన్నారు. వినియోగదారులు ఇప్పుడు చెల్లిస్తున్న యూనిట్ ధర కంటే అనేక రెట్లు కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. సింగరేణి ప్రయివేటీకరణలో భాగంగా తెలంగాణలోని 4 బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు అనేకసార్లు ప్రయత్నించిందన్నారు. గడిచిన పదేండ్లలో దేశంలో 1,03,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చిందన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచి రైతన్నల నడ్డి విరిచిందన్నారు. రైతాంగాన్ని వ్యవసాయం నుంచి దూరం చేసే కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. 2015లో మోడీ పార్లమెంట్‌లో చేసిన కనీస మద్దతు ధర హామీ పదేండ్లుగా అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించి..నిర్వహణ మరిచారు

- కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద నిరుపయోగంగా ఉన్న వైనం
- లక్షల రూపాయల ప్రజాధనం వృథా
- పట్టింపులేని అధికార యంత్రాంగం



నవతెలంగాణ-జవహర్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మరుగు దొడ్లను నిర్మిస్తున్నారు. కానీ స్థానికంగా ఉన్నా అధికారులు వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకండి, మరుగు దొడ్లను వాడండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. అని ప్రతీ సమావేశాల్లో నీతి మాటలు చెప్పే అధికారులు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యహరిస్తున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణను గాలికి వదిలేయడంతో అధ్వానంగా తయారయ్యాయి. అటు ఉద్యోగాలలో ఇటు వ్యాపారాలలో మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు కొన్ని సందర్భాల్లో ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారి కేసీఆర్ కూరగాయల మార్కెట్ పక్కన పట్టణ ప్రగతిలో భాగంగా ప్రజల సౌకర్యార్థం లక్షల రూపాయలు ఖర్చుచేసి మరుగుదొడ్లను నిర్మించి, అన్ని వసతులు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. కేసీఆర్ కూరగాయల మార్కెట్‌లో మహిళలే అధికంగా వ్యాపారం చేసుకుంటు న్నారు. వారితో పాటు పట్టణ వాసులకు సౌకర్యార్థంగా ఉంటుందని నిర్మించారు. కానీ ఎప్పుడు చూసినా తాళం వేసి మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో కూరగాయల మార్కెట్‌కు వచ్చే ప్రజలు, వ్యాపారులు, వివిధ పనుల కోసం మున్సిపల్ కార్యాలయంకు వచ్చే వారు మలమూత్ర విసర్జనకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల ని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రజా అవసరాల కోసమే మరుగుదొడ్ల నిర్మాణం

ప్రజల అవసరాల కోసమే మరుగుదొడ్లు నిర్మించాం. కేసీఆర్ కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న మరుగుదొడ్లు తాళం వేసి నిరుపయోగంగా ఉన్నట్టు మా దృష్టికి రాలేదు. త్వరలో మార్కెట్ వద్దకు వెళ్లి పరిశీలించి మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని, అవసరం ఉన్నచోట కొత్తవి నిర్మించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం.

-తాజ్ మోహన్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్